ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

బుధవారం 16, ఆగస్టు 20230000

నియోజకవర్గంలో జోరుగా అభివృద్ధి పనులు

- జైస్వాల్ గార్డెన్ రూ. 44 లక్షలతో సీసీ రోడ్డు పనులు
- కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్ గౌడ్ తో కలసి ప్రారంభించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 17: నియోజకవర్గంలో అభివృద్ధి పనుల జోరు కొనసాగుతూనే ఉంది... ఇయ్యాల గురువారం గోల్నాక డివిజన్ జైస్వాల్ గార్డెన్ లో లోకల్ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ కలిసి రూ.4 4లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే కాలేరు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో అంబర్ పేట నియోజక వర్గంలోని ప్రతి బస్తీ లో మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ అధ్యక్షులు చింతల శ్రీనివాస్ ముదిరాజ్, రామా గౌడ్, యాదవ రెడ్డి, రమేష్ గౌడ్, ప్రసన్న ఆంజనేయులు, స్వామి గౌడ్, ఉమేష్, స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థుల ఫస్ట్ లిస్ట్ ఇదేనట ..!

బీఆర్ఎస్ అభ్యర్థుల ఫస్ట్ లిస్ట్ రెడీ..అంబర్‌పేట అభ్యర్థిగా మళ్లీ కాలేరు వెంకటేశ్

- టూ హండ్రెడ్ పర్సెంట్ కన్ఫామ్..
- ప్రత్యర్థిగా అమిత్ షా దిగినా తగ్గేదేలే అంటున్న పార్టీ శ్రేణులు
- రేపు లేదా... ఈ నెల 21న లిస్ట్ ప్రకటించే అవకాశం

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 17: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్నాయి. దీనితో సీఎం కేసీఆర్ ఎలక్షన్స్ కు సమాయత్తమవుతున్నారు. ఇప్పటికే సర్వే చేయించిన కేసీఆర్ ఈసారి గెలుపు గుర్రాలకే అవకాశం ఇవ్వాలని భావిస్తున్నారట. ఇక యజ్ఞాలు, యాగాలు, ముహూర్తాలు, వాస్తును బలంగా నమ్ముతున్న కేసీఆర్ రేపు అంటే శ్రావణమాసం తొలి శుక్రవారం లేదా ఈ నెల 21న శ్రావణ సోమవారం మంచి రోజు కావటంతో అదే రోజు తొలి జాబితా విడుదల చేసేందుకు కేసీఆర్ సమాయత్తమయ్యారనే ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో సోషల్ మీడియాలో కొంతమంది అభ్యర్థులతో కూడిన జాబితా వైరల్ గా మారింది...ఇందులో సీఎం కేసీఆర్, కేటీఆర్ పోటీ స్థానం కూడా ఉంది. అలాగే చాలా వరకు సిట్టింగులకు అవకాశం కల్పించగా..కొన్ని చోట్ల కొత్త ముఖాలకు అవకాశం కల్పించారు. మొత్తం 78 మంది అభ్యర్థుల పేర్లతో కూడిన లిస్ట్ ఇప్పుడు వైరల్ గా మారింది.అయితే మన అంబర్ పేట నియోజకవర్గం విషయానికి వస్తే బీఆర్ ఎస్ అభ్యర్థిగా మళ్లీ కాలేరు వెంకటేశ్ హండ్రెడ్ కు టూ హండ్రెడ్ పర్సెంట్ బరిలోకి దిగనున్నారు.. దీంతో ఇటీవలి కాలంలో టికెట్ ఆశించిన పలువురు నాయకులు చల్లబడ్డట్టుగా సమాచారం. అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి, ప్రస్తుత బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డిపై విజయం సాధించి అంబర్ పేటపై గులాబీ జెండా తొలిసారి ఎగుర వేసిన కాలేరు వెంకటేశ్ అభ్యర్థిత్వం పట్ల ప్రస్తుతం టిక్కెట్లు ఆశించిన ఆశావాహులు మినిహా పార్టీ శ్రేణులు ఫుల్ జోష్ తో ఉన్నారు. ఈ సారి అంబర్ పేట నుంచి బీజేపీ నుంచి అమిత్ షా దిగినా తగ్గేదేలే అంటూ రెట్టింపు జోష్ తో పని చేసి మళ్లీ అంబర్ పేటపై గులాబీ జెండా ఎగుర వేస్తామని ధీమావ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితా రిలీజ్‌కు ప్రాథమిక సన్నాహాలు దాదాపుగా పూర్తయ్యాయి. పార్టీ అధ్యక్షుడిగా కేసీఆర్ రిలీజ్ చేయడం ఆనవాయితీ. ఇప్పటివరకూ అదే జరిగింది. కానీ గతేడాది దసరా సందర్భంగా పార్టీని జాతీయ స్థాయికి విస్తరింపచేసే ఆలోచనతో బీఆర్ఎస్‌గా నామకరణం చేయడంతో కేసీఆర్ జాతీయ అధ్యక్షుడయ్యారు. దీంతో తెలంగాణ అసెంబ్లీ అభ్యర్థుల జాబితాను కేటీఆర్ చేతుల మీదుగా రిలీజ్ చేయించాలని అధినేత కేసీఆర్ భావిస్తున్నారు. శ్రావణ మాసం వచ్చేయడంతో రేపు లేదా ఈ నెల 21న విడుదల చేయించేలా ముహూర్తం ఖరారవుతున్నది. అన్నీ అనుకూలిస్తే తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆ జాబితాను విడుదల చేస్తారు. కేటీఆర్ అమెరికా టూర్ క్యాన్సిల్... ముందుగా అనుకున్న ప్రకారం కేటీఆర్ గురువారం అమెరికాకు వెళ్లాల్సి ఉన్నది. కుమారుడిని గ్రాడ్యుయేషన్ కోర్సులో చేర్పించడానికి ఫ్యామిలీతో కలిసి వెళ్లాలనుకున్నారు. కానీ ఫస్ట్ లిస్టును రిలీజ్ చేసే ప్రోగ్రామ్ ఉండడంతో ఆయన చేతులమీదుగానే ఈ వ్యవహారాన్ని నడిపించాలని కేసీఆర్ భావించినందున అమెరికా టూర్‌ను వాయిదా వేయించినట్లు తెలిసింది. ప్రస్తుతం ఆయన రాష్ట్ర పార్టీకి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నా అన్నీ తానై వ్యవహరిస్తుండడంతో అప్రకటితంగా రాష్ట్ర అధ్యక్షుడి బాధ్యతలను చూసుకుంటున్నారు. బీఆర్ఎస్‌ను ఇప్పటికే ఒక జాతీయ పార్టీగా ఆ పార్టీ నేతలు భావిస్తుండడంతో కేసీఆర్ జాతీయ అధ్యక్షుడనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.ఉమ్మడి హైదరాబాద్ ..అంబర్ పేట – కాలేరు వెంకటేశ్, ముషీరాబాద్ – ముఠా గోపాల్, ఖైరతాబాద్ – దానం నాగేందర్, జూబ్లీహిల్స్ – మాగంటి గోపీనాథ్, సనత్ నగర్ – తలసాని శ్రీనివాస్ యాదవ్, సికింద్రాబాద్ – టి పద్మారావు... ఉమ్మడి అదిలాబాద్, సిర్పూర్ – కోనేరు కొనప్ప, చెన్నూరు – బాల్క సుమన్, ఆసిఫాబాద్ – అత్రం సక్కు, అదిలాబాద్ – జోగు రామన్న, బోథ్ – రాథోడ్ బాపు రావు, నిర్మల్ – ఇంద్రకరణ్ రెడ్డి, ముధోల్ – విఠల్ రెడ్డి, ఉమ్మడి నిజామాబాద్, ఆర్మూర్ – జీవన్ రెడ్డి, బోధన్ – షకీల్ అహ్మద్, జుక్కల్ – హనుమంత్ షిండే, బాన్సువాడ – పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎల్లారెడ్డి – జాజుల సురేందర్, నిజామాబాద్ అర్బన్ – గణేష్ బిగాల, నిజామాబాద్ రూరల్ – బాజిరెడ్డి గోవర్ధన్, బాల్కొండ – వేముల ప్రశాంత్ రెడ్డి, కోరుట్ల – కల్వకుంట్ల విద్యాసాగర్ రావు/సంజీవ్, జగిత్యాల – సంజయ్, మంథని – పుట్ట మధుకరీంనగర్ – గంగుల కమలాకర్, సిరిసిల్ల – కేటీఆర్, మానకొండూరు – రసమయి బాలకిషన్, హుస్నాబాద్ – వొడితెల సతీష్ కుమార్, రామగుండం – కొరుకంటి చందర్, ఉమ్మడి మెదక్, సిద్దిపేట – తన్నీరు హరీష్ రావు, నారాయణఖేడ్ – ఎం భూపాల్ రెడ్డి, నర్సాపూర్ – చిలుముల మదన్ రెడ్డి, పఠాన్ చెరు – గూడెం మహిపాల్ రెడ్డి, దుబ్బాక – కొత్త ప్రభాకర్ రెడ్డి, గజ్వేల్ – కేసీఆర్, ఉమ్మడి రంగారెడ్డి, మేడ్చల్ – చామకూర మల్లారెడ్డి, మల్కాజ్ గిరి – మైనంపల్లి హన్మంతరావు, కుత్బుల్లాపూర్ – కేపీ వివేకానంద, కూకట్ పల్లి – మాధవరం కృష్ణారావు, ఇబ్రహీంపట్నం – మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ఎల్బి నగర్ – దేవిరెడ్డి సుదీర్ రెడ్డి, మహేశ్వరం – సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్ర నగర్ – ప్రకాష్ రెడ్డి, శేరిలింగంపల్లి – అరికేపుడి గాంధీ, చేవెళ్ల – కాలె యాదయ్య, వికారాబాద్ – మెతుకు ఆనంద్, తాండూర్ – పైలట్ రోహిత్ రెడ్డి, ఉమ్మడి మహబూబ్ నగర్, కొడంగల్ – పట్నం నరేందర్ ,నారాయణ్ పేట్ – ఎస్ రాజేందర్ రెడ్డి, మహబూబ్ నగర్ – వి శ్రీనివాస్ గౌడ్,జడ్చర్ల – సి లక్ష్మారెడ్డి, దేవరకద్ర – అల వెంకటేశ్వర రెడ్డి, మక్తల్ – చిట్టెం రామ్మోహన్ రెడ్డి, వనపర్తి – సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.గద్వాల్ – బండ్ల కృష్ణమోహన్, నాగర్ కర్నూల్ – మర్రి జనార్దన్ రెడ్డి, కొల్లాపూర్ – బీరం హర్షవర్ధన్, ఉమ్మడి నల్లగొండ, దేవరకొండ – రమావత్ రవీంద్ర కుమార్, మిర్యలగూడ – నల్లమోతు భాస్కర్ రావు, హుజూరాబాద్ – శానంపుడి సైదిరెడ్డి, సూర్యాపేట – జి జగదీష్ రెడ్డి, నల్గొండ – కంచర్ల భూపాల్ రెడ్డి, భువనగిరి – పైలా శేఖర్ రెడ్డి, నకిరేకల్ – చిరుమర్తి లింగయ్య, తుంగతుర్తి – గాదరి కిషోర్, ఆలేరు – గొంగడి సునీత, మునుగోడు – కోసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, ఉమ్మడి వరంగల్, పాలకుర్తి – ఎర్రబెల్లి దయాకర్ రావు, నర్సంపేట – పెద్ది సుదర్శన్ రెడ్డి, పరకాల – చల్లా ధర్మారెడ్డి,వరంగల్ పశ్చిమ – దాస్యం వినయ్ భాస్కర్, వర్ధన్నపేట – ఆరూరి రమేష్, భూపాల్ పల్లి – గండ్ర వెంకటరమణారెడ్డి, పినపాక – రేగ కాంతారావు, ఇల్లందు – బానోత్ హరిప్రియ

సాట్స్ అకాడమీ నుండి ఆణిముత్యాలు

- నిపుణులైన కోచ్ లు, మెరుగైన వసతులు
- సెలక్షన్ లకు ప్రతిభే ప్రామాణికం
- రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 17: తెలంగాణ రాష్ట్రం లోని స్పోర్ట్స్ అథారిటీ నిర్వహిస్తున్న అకాడమీ లలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన శిక్షణ క్రీడా కారులకు అందుతున్నదని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ అన్నారు. ఇయ్యాల గురువారం హైదరాబాద్ లోని సైక్లింగ్ వెలోడ్రోమ్ లో జరుగుతున్న సైక్లింగ్ మరియు రెజ్లింగ్ అకాడమీ ల సెలక్షన్ ల నిర్వహణను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా సెలక్షన్ ల ను ప్రభుత్వ నిబంధనలే గీటురాయిగా చేపట్టాలని అకాడమీ అడ్మినిస్ట్రేటర్ మరియు కోచ్ లకు సూచించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఆంజనేయ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర అకాడమీ లు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన అనేక మంది ఆణిముత్యాలను అందించాయని వివరించారు.అకాడమీ లలో శిక్షణ పొందిన క్రీడా కారులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్నత స్థాయి లో స్థిరపడ్డారని అన్నారు.సీఎం కేసీఆర్ రాష్ట్రంలో నూతనంగా మరో ఆరు క్రీడా అకాడమీలను మంజూరు చేయడం ద్వారా వేలాది మంది యువకుల కలల సాకారానికి బాటలేశారని అన్నారు.నిపుణులైన కోచ్ లు మరియు మెరుగైన వసతులు కలిగిన స్పోర్ట్స్ అథారిటీ అకాడమీలు తెలంగాణ రాష్ట్ర క్రీడా రంగానికి పునాదులు గా నిలుస్తున్నాయి వివరించారు పారదర్శకత పాటించాలని చైర్మన్ ఆదేశించారు. సైక్లింగ్ వేలోడ్రమ్ స్టేడియంలో సైక్లింగ్, రెజ్లింగ్ అకాడమీలో 12 నుండి 16 సంవత్సరాల బాలురు లకు జరుగుతున్న ఈ సెలక్షన్లు రేపు కూడా కొనసాగనున్నాయి.జాతీయస్థాయిలో ఛాంపియన్లు ఇంటర్ జోనల్ పోటీలలో ప్రథమ మరియు ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఛాంపియన్ షిప్ లో ప్రతిభ చూపించిన క్రీడాకారులకు నేరుగా ప్రవేశం కల్పిస్తున్నారు.ఈ కార్యక్రమంలో స్టేడియం అడ్మినిస్ట్రేటర్ ఏ.కే.ఎన్ గోకుల్,రెజ్లింగ్ కోచ్ లు నర్సింగ్ రావు,జైపాల్ సైక్లింగ్ కోచ్ విజయభాస్కర్ రెడ్డి, మేనేజర్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు..

పేదలకు పండగలాంటి వార్త చెప్పిన కేటీఆర్..

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , ఆగస్టు 17: మంత్రి కేటీఆర్ హైదరాబాద్ ప్రజలకు శుభ వార్త తెలిపారు. మూసి పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు పండగలాంటి వార్త చెప్పారు. మూసీ నది అడ్డంకులు తొలగించేలా.. మూసీలో దుర్భర పరిస్థితులలో నివాసం ఉంటున్న పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. అన్నీ ప్రాథమిక సౌకర్యాలున్న డబుల్ బెడ్ రూం ఇళ్ల ప్రాంతాల్లో మూసీ పేదలకు పునరావాసం కల్పించనున్నారు. సూమారు 10 వేల డబుల్ బెడ్ రూం ఇళ్లను ప్రభుత్వం ఇందుకు ఉపయోగించుకోనుంది. మూసీ అక్రమణల తొలగింపు, పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయింపు కోసం ప్రభుత్వానికి నగర ఎమ్మెల్యేలు ఎకగ్రీవ వినతి ఇచ్చారు. మూసీ అడ్డంకులు తొలగిన తర్వతా మూసీ ప్రాజెక్టు పనులకు శ్రీకారం చుట్టేందుకు మార్గం సుగమం చేయనున్నారు. ఇప్పటకే మూసీ ప్రాజెక్టు అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రాథమిక ప్లానింగ్ పూర్తి చేసింది.గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎమ్మెల్యేలు గురువారం హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. పురపాలక శాఖ మంత్రి కే. తారక రామారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో హైదరాబాద్ నగర అభివృద్ధికి సంబంధించిన అనేక అంశాల పైన విస్తృతంగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరం కోసం ప్రత్యేకంగా చేస్తున్న అభివృద్ధి, భవిష్యత్తు ప్రణాళికలపైన ఈ సమావేశంలో ఎమ్మెల్యేలంతా సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో వరద నివారణ కోసం చేపట్టిన ఎస్ ఏన్ డిపి కార్యక్రమం మంచి ఫలితాలను ఇచ్చిందని, గతంలో కురిసిన భారీ వర్షాలకు వరద చేరి మునిగిపోయిన అనేక ప్రాంతాలు, ఈ సంవత్సరం భారీగా వర్షాలు కురిసినా వరద ప్రమాదం నుంచి తప్పించుకున్నాయని తెలిపారు.

పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయాలి

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 17: పిల్లలలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి వారిని ఆయా రంగాలలో ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని నారాయణ పాఠశాల ఏజిఎం పురుషోత్తం రెడ్డి అన్నారు. సంజయ్ నగర్ నారాయణ పాఠశాలలో 76వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల పోటీలను పాఠశాల ఏజిఎం పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యతో పాటు వివిధ రంగాలలో ప్రోత్సహించినట్లు తెలిపారు. స్వతంత్ర దినోత్సవ వేడుకలు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు దేశ ఔన్నత్యాన్ని పెంపొందించే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభ ఆధారంగా క్యాబినెట్ ఇన్స్టాలేషన్ ను నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయని నిర్మల, ఈ ఛాన్స్ కోఆర్డినేటర్ దీప్తి, ఈ కిడ్స్ కోఆర్డినేటర్ అంబిక, వైస్ ప్రిన్సిపల్ స్వప్న, శాలిని, పాఠశాల డీన్ ఉపేంద్ర పాల్గొన్నారు.

సంచార జాతుల సాంస్కృతిక సేవలు వెలకట్టలేనివి

- వీరభద్రీయుల కళారూపాలు తెలంగాణ సాంస్కృతిక వైభవ ప్రతీకలు.
- డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు

ఇయ్యాల్టి న్యూస్ , అంబర్ పేట, ఆగస్టు 17: చిన్న కులం, తక్కువ జనం, పేదవాళ్ళం అనే ఆత్మన్యూనత భావం వీడి ఆధునిక అభివృద్ధిని అందుకోవాలని, అన్ని రంగాలలో మహోన్నతంగా ఎదగాలని రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు పిలుపునిచ్చారు. దేశంలో ఎక్కడా లేని విధంగా, రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమల్లో ఉన్నాయని, వాటి ద్వారా లబ్ది పొందడంలో వెనుకబడకూడదని ఆయన కోరారు. గురువారం మల్లాపూర్ అంబేద్కర్ భవన్ లో తెలంగాణ రాష్ట్ర వీరభద్రీయ సంఘం నూతన కార్యవర్గం పదవీ బాధ్యతల కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జరిగిన అభినందన సభలో డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వీరభద్రీయులతో సహా, సంచార కులాలు, జాతులు ఒకే సమిష్టి వేదికగా ఏర్పడి హక్కుల సాధనకు కృషి చేయాలని ఆయన సూచించారు. కుల సంఘాలు కార్య వర్గాల ఏర్పాటుకు ఎన్నికలు నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. విద్య ద్వారానే ఉన్నతిని సాధించవచ్చునన్నారు మహాత్మ జ్యోతిభాపూలే రెసిడెన్షియల్ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని కోరారు. గొప్ప పౌరులుగా ఎదిగించడానికి తల్లిదండ్రులతో పాటుగా, సంఘాల ప్రతినిధులు కృషి చేయాలని ఆయన కోరారు. సంఘం జాతీయ అధ్యక్షుడు డా .ఉపేందర్ కర్నే సభాధ్యక్షత వహించిన కార్యక్రమంలో.. స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి , వీరభద్రీయ సంఘం రాష్ట్ర, జాతీయ నాయకులు చెవ్వ పాండు , కర్నె శివ కుమార్, పన్నాల నాగరాజు, సాంబయ్య, మల్లూరి అనిల్ కుమార్, రావూరి కృష్ణ, చల్లా రాజయ్య, మిర్యాల స్వామి , మున్నగు పాల్గొని నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 17: కాచిగూడ యంగ్ మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే వినాయక నవరాత్రుల ఉత్సవాల కోసం ఏర్పాటు చేసే గణేష్ విగ్రహ నిర్మాణ పనులను లోకల్ కార్పొరేటర్ ఉమా రమేష్ యాదవ్ తో కలసి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులతో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు...

తెలంగాణలో నేడు, రేపు భారీ వర్షాలు

◆ఎల్లుండి పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపుల వాన ◆ ఎల్లో అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ

ఇయ్యాల్టి న్యూస్, వెదర్ , ఆగస్టు 17: తెలంగాణలో మళ్లీ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఓ ప్రకటనలో పేర్కొంది. ముఖ్యంగా గురు, శుక్ర వారాల్లో హైదరాబాద్ సహా పలు ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కారణంగా హైదరాబాద్, మేడ్చల్ – మల్కాజ్ గిరి, యాదాద్రి, సిద్దిపేట, నల్లగొండ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంటూ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మరోవైపు, ఆంధ్రప్రదేశ్ లోని ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో వానలు పడొచ్చని ఐఎండీ అంచనా వేసింది.

ఈనెల 20న సీటెట్-2023 రాత పరీక్ష.. రేపట్నుంచి అడ్మిట్ కార్డులు డౌన్‌లోడ్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 17: సెంట్రల్ టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సీటెట్) జులై–2023 అడ్మిట్ కార్డులు ఆగస్టు 18న విడుదల కానున్నాయి. ఈ మేరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) ఓ ప్రకటనలో వెల్లడించింది. సీటెట్ జులై 2023 పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో సంబంధిత వివరాలు నమోదు చేసుకుని అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దేశ వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో ఆగస్టు 20వ తేదీన ఆఫ్‌లైన్ విధానంలో రెండు సెషన్లలో సీటెట్ పరీక్ష నిర్వహించనున్నారు. 4,545 ఐబీపీఎస్ క్లర్క్ పోస్టుల భర్తీకి ప్రిలిమ్స్ రాత పరీక్ష అడ్మిట్ కార్డులు విడుదలదేశ వ్యాప్తంగా ఉన్న పలు ప్రభుత్వ బ్యాంకుల్లో క్లర్క్ పోస్టుల భర్తీకి సంబంధించి ప్రాథమిక పరీక్ష అడ్మిట్ కార్డులను ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ (ఐబీపీఎస్) తాజాగా విడుదల చేసింది. పలు ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో దాదాపు 4,545 క్లర్క్



పోస్టుల భర్తీకి ఈ నియామక ప్రక్రియ చేపడుతోంది. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో తమ రిజిస్ట్రేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలను నమోదు చేసి అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆగస్టు 26, 27, సెప్టెంబర్ 2వ తేదీల్లో ప్రిలిమినరీ రాత పరీక్ష ఆన్‌లైన్ విధానంలో జరుగుతుంది. ప్రిలిమినరీ, మెయిన్ పరీక్ష ఆధారంగా ఈ పోస్టుల తుది ఎంపిక చేయనున్న సంగతి తెలిసిందే. మెయిన్ పరీక్ష అక్టోబర్‌లో నిర్వహించనుంది

పది రోజుల్లో టీఎస్‌పీఎస్సీ ఏఈఈ మెరిట్ జాబితా విడుదల.. ఆ వెంటనే ఫైనల్ రిజల్ట్స్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 17: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ ప్రభుత్వ విభాగాల్లో 1,540 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఏఈఈ) పోస్టుల భర్తీకి మే 8, 9, 21, 22 తేదీల్లో ఆన్‌లైన్ విధానంలో పరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షకు సంబంధించిన ప్రాథమిక ఆన్సర్ 'కీ'ని మే 27 విడుదల చేసింది. ఈ పరీక్షపై జూన్ 1 నుంచి 3వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించింది. తుది ఆన్సర్ కీ కూడా ఇటీవల విడుదల చేసింది. ఇందుకు సంబంధించిన మెరిట్ జాబితా త్వరలోనే వెలువరించనున్నట్లు టీఎస్పీయస్సీ ప్రకటించింది. న్యాయవివాదం పరిష్కారమైతే వారం, పది రోజుల్లోనే ఫలితాలను విడుదల చేసేందుకు కమిషన్ కసరత్తు చేస్తోంది. ఇక మెరిట్ జాబితా ప్రకటించిన నాలుగైదు రోజుల్లో తుది ఎంపిక ఫలితాలను కూడా ప్రకటించనుంది.

కాగా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఏఈఈ పోస్టుల భర్తీకి టీఎస్‌పీఎస్సీ 2022 సెప్టెంబరులో ప్రకటన జారీ చేసింది. ఈ పోస్టులకు రాష్ట్రవ్యాప్తంగా 81,548 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఏడాది జనవరి 22వ తేదీన ఆఫ్‌లైన్ పద్ధతిలో రాతపరీక్ష నిర్వహించగా ప్రశ్నపత్రాల లీకేజీ కారణంగా ఈ పరీక్షను కమిషన్ రద్దు చేసి, కొత్త పరీక్ష తేదీని ప్రకటించింది. ఈ మేరకు మే 8, 9, 21, 22 తేదీల్లో తిరిగి పరీక్షను ఆన్‌లైన్‌లో నిర్వహించింది. మే 8, 9 తేదీల్లో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్, అగ్రికల్చర్, మెకానికల్ సబ్జెక్టులకు పరీక్షలు జరుగగా.. మే 21, 22 తేదీల్లో సివిల్ సబ్జెక్టుల పరీక్షలు జరిగాయి. అభ్యర్థులు సాధించిన మార్కులను నార్మలైజేషన్ విధానంలో లెక్కించనునారు.

నెల రోజుల పాటు దివ్యమైన ముహూర్తాలు..

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 17: ఆషాడమాసం.. ఆ తర్వాత అధిక శ్రావణ మాసం.. దీంతో 45 రోజులుగా మంచి ముహూర్తాలే లేవు. ఫలితంగా.. ఇన్ని రోజులు పెండ్లి బాజాలే వినిపించలేదు. ఇక ఇప్పుడు.. నిజ శ్రావణ మాసం మొదలైంది. ఇక నెల రోజుల పాటు లగ్గాలే లగ్గాలు. ఎక్కడా తగ్గేదేలే.. అదే స్థాయిలో వ్యాపారాలు కూడా జోరందుకోనున్నాయి. ఇప్పటికే నెలకు సరిపడా ఆర్డర్లు కూడా పట్టుకున్నారట వ్యాపారులు. తెలంగాణలో పెండ్లి బాజాలు మోగక చాలా రోజులైంది. ఇప్పటికే లగ్గాలు దొరింపు అయినా.. పెండ్లి బాజాలు మోగించేందుకు మాత్రం మంచి ఘడియలు దొరకలేదు. ఆషాడ మాసం కావటంతో మంచి ముహూర్తాలు లేవని ఇన్ని రోజులూ లగ్గాలు వాయిదా పడుతూ వస్తున్నాయి. ఇక ఇన్ని రోజుల వెయిటింగ్‌కు తెరపడింది. మంచి ముహూర్తాలు మొదలయ్యాయి. అయితే.. ఆషాఢంలో శుభకార్యాలు చెప్పట్టకపోవటం అనవాయితీగా వస్తోంది. దానికి తోడు అధిక శ్రావణమాసం కూడా రావటంతో... జూన్ 30 నుంచి 45 రోజులుగా వివాహాలే కాదు ఇతర శుభకార్యాలు కూడా వాయిదా వేస్తూ వస్తున్నారు జనాలు. కాగా.. ఇయ్యాల గురువారం నుంచి నిజ శ్రావణమాసం ప్రారంభమైంది. శ్రావణ

మాసాన్ని అత్యంత శ్రేష్టమైన మాసంగా భావించే తెలుగు ప్రజలు.. ఈ నెలలో శుభకార్యాలు చేసుకునేందుకు ఆసక్తి చూపిస్తుంటారు.

మరోవైపు.. ఈ నెల రోజుల పాటు వివాహాలకు అద్భుతమైన ముహూర్తాలు ఉన్నాయని పురోహితులు చెప్తున్నారు. ఈ నెల 19 నుంచి వచ్చే నెల 14 వరకు మంచి ముహూర్తాలు ఉన్నాయి. దీంతో.. తెలుగు రాష్ట్రాల్లో వేలల్లో లగ్గాలు జరగనున్నాయి. అందులోనూ.. వచ్చే నెల 2న దివ్యమైన ముహూర్తం ఉందని, ఆ రోజు భారీ సంఖ్యలో లగ్గాలు జరగనున్నాయని చెప్తున్నారు. ఈ నెల 19, 20, 22, 24, 26, 29, 30, 31 రోజుల్లోనే కాకుండా.. వచ్చే నెల అంటే సెప్టెంబర్‌లో 1, 2, 3, 6, 7, 8 తేదీల్లోనూ దివ్యమైన ముహూర్తాలు ఉన్నాయని పురోహితులు చెప్తున్నారు. దీంతో.. పెళ్లిళ్లు సెట్ అయి.. మంచి ముహూర్తాల కోసం వెయిట్ చేస్తున్నవాళ్లు ఇక ఎలాంటి ఆలస్యం చేయకుండా లగ్గాలకు సిద్ధం చేసుకుంటున్నారు.

సీనియర్ జర్నలిస్ట్ ఎంవీ కృష్ణారావు మృతి.. సీఎం కేసీఆర్ సంతాపం

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 17: సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్, సీహెచ్ ఎంవీ కృష్ణారావు మరణం పట్ల సీఎం కేసీఆర్ సంతాపం తెలిపారు. అభ్యుదయ భావాలు కలిగిన కృష్ణారావు సీనియర్ జర్నలిస్టుగా చేసిన సేవలను సీఎం కేసీఆర్ స్మరించుకున్నారు. పలు రంగాల్లో లోతైన అవగాహనతో ప్రజాప్రయోజనాల కోణంలో కృష్ణారావు చేసిన రచనలు, విశ్లేషణలు, కొనసాగించిన టీవీ చర్చలు ఆలోచన రేకెత్తించేవిగా వుండేవని తెలిపారు. నాలుగు దశాబ్దాలకు పైబడి జర్నలిజం రంగానికి నిజాయితీగా సేవలందించిన సీనియర్ జర్నలిస్టు కృష్ణారావు మరణం పత్రికా రంగానికి తీరనిలోటన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు సీఎం కేసీఆర్ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కాగా...1975లో కృష్ణారావు స్టింగర్‌గా తన జర్నలిజం ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఈనాడు, ఆంధ్రప్రభ, ఆంధ్ర భూమి, డెక్కన్ క్రానికల్, న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ వంటి పలు పత్రికల్లో పనిచేశారు. డెక్కన్ క్రానికల్ పత్రికలో న్యూస్ బ్యూరో చీఫ్‌గా 18 ఏండ్లపాటు పనిచేశారు. మీడియా రంగంలో ఆయనను అంతా బాబాయ్ అని పిలుస్తూ ఉంటారు.

అమెరికా, చైనా ఎఫెక్ట్.. నష్టాల్లో ముగిసిన మార్కెట్లు

ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, ఆగస్టు 17: దేశీయ స్టాక్ మార్కెట్లు ఈరోజు నష్టపోయాయి. అమెరికా ఫెడ్ రిజర్వ్ మరోసారి వడ్డీ రేట్లను పెంచే అవకాశం ఉందన్న సంకేతాలు, చైనా ఆర్థిక వ్యవస్థపై నెలకొన్న భయాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపారు. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 388 పాయింట్లు కోల్పోయి 65,151కి పడిపోయింది. నిఫ్టీ 99 పాయింట్లు నష్టపోయి 19,365 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్:టైటాన్ (2.10%), స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (1.19%), బజాజ్ ఫిన్ సర్వ్ (0.53%), టెక్ మహీంద్రా (0.43%), యాక్సిస్ బ్యాంక్ (0.35%). టాప్ లూజర్స్:



ఐటీసీ (–2.04%), పవర్ గ్రిడ్ కార్పొరేషన్ (–1.67%), రిలయన్స్ (–1.44%), ఎల్ అండ్ టీ (–1.40%), నెస్లే ఇండియా (–1.22%).

లిక్కర్ లోడ్‌తో వెళ్తోన్న లారీ బోల్తా.. సీసాల కోసం ఎగబడ్డ జనాలు

ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, ఆగస్టు 17: చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలంలోని వడ్డేపల్లె సమీపంలో ప్రభుత్వ మద్యం స్టాక్ చేసే కేంద్రం ఉంది. ఇక్కడి నుంచి మద్యం సీసాలు ఇతర దుకాణాలకు సరఫరా చేస్తుంటారు. ఈ నేపథ్యంలో బుధవారం (ఆగస్టు 16) ఓపెన్ టాప్ టెంపోలో మద్యం సీసాలతో ఉన్న మద్యం పెట్టెలు తరలిస్తున్నారు. చిత్తూరు–తిరుపతి జాతీయ రహదారిపై పూతలపట్టు సమీపంలో వాహన ముందు చక్రం పంక్చరైంది. ప్రభుత్వ మద్యం సీసాలు తీసుకెళ్తున్న వాహనం ఒక్కసారిగా అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో కొన్ని మద్యం సీసాలు రోడ్డుపై పడి పగిలిపోయాయి. మరికొన్ని రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయాయి. గమనించిన పాదచారులు, స్థానికులు, అటుగా వెళ్తున్న వాహనదారులు సీసాలు తీసుకెళ్లేందుకు ఎగబడ్డారు. సమీపంలోని మద్యం ప్రియులకు

ఈ విషయం తెలియడంతో బకెట్టు, సంచులతో పరుగు పరుగున వచ్చి అందినకాడికి ఎత్తుకెళ్లారు. అవి ప్రభుత్వం సరుకని, వాటిని తీసుకెళ్లవద్దని డ్రైవర్ బ్రతిమిలాడిన జనాలు పట్టించుకోలేదు. ఈ ఘటనలో సుమారు రూ.6 లక్షల నష్టం వాటిల్లిందని సమాచారం.

కాంగ్రెస్ ఫ్లెక్సీలో మంత్రి హరీష్ రావు ఫోటో..ఎక్కడో కొడుతుంది సీనా

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్. ఆగస్టు 17 : రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మంత్రి హరీష్ రావు పర్యటన సందర్భంగా ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. అక్కడి కాంగ్రెస్ ఫ్లెక్సీల్లో స్థానిక కాంగ్రెస్ లీడర్లు మంత్రి హరీష్ రావు ఫోటో వేయడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఈ ఫోటో సోషల్ మీడియాతో పాటు..తెలంగాణ రాజకీయ వాట్సాప్ గ్రూపుల్లో వైరల్ అయింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మంత్రి హరీష్ రావు ఆగస్టు 17వ తేదీన పర్యటించారు. ఇందులో భాగంగా తుర్కయాంజల్ మున్సిపాలిటీ పరిధిలో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకర్ ప్రారంభంతో పాటు..మరికొన్ని అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ క్రమంలో టీపీసీసీ సభ్యులు, తుర్కయాంజల్ 18వ వార్డు కౌన్సిలర్ కాకుమాను సనీల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీల్లో మంత్రి హరీష్ రావు ఫోటోను వేశారు. మంత్రి హరీష్ రావుతో పాటు...కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్ రెడ్డి రంగారెడ్డి, తుర్కయాంజల్ మున్సిపల్ చైర్మన్ మల్ రెడ్డి అనురాధా రెడ్డి, రాంరెడ్డి, తుర్కయాంజల్ వైస్ చైర్మన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ ఫోటోలను కూడా ఫ్లెక్సీలు వేశారు. ప్రస్తుతం ఈ ఫోటోలు వైరల్ అయ్యాయి. కాంగ్రెస్ ఫ్లెక్సీల్లో మంత్రి హరీష్ రావు ఫోటో కనిపించడంతో స్థానిక ప్రజలు, బీఆర్ఎస్ లీడర్లు ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు. ఇదేంటి కాంగ్రెస్ ఫ్లెక్సీల్లో మంత్రి హరీష్ రావు ఫోటో వేయడమేంటని అవాక్కవుతున్నారు.

మహిళల చెస్ట్ కొలవడంపై హైకోర్టు సీరియస్.. స్త్రీల హక్కులకు భంగమే

ఇయ్యాల్టి న్యూస్, రాజస్తాన్, ఆగస్టు 17: సాధారణంగా పోలీసు, అటవీ శాఖ వంటి యూనిఫాం పోస్టుల భర్తీ సమయంలో అభ్యర్థుల శారీరక దృఢత్వ పరీక్షలు రిక్రూట్‌మెంట్ బోర్డులు నిర్వహిస్తూ ఉంటాయి. ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న వారికి ఎత్తు, బరువు, శారీరక సామర్థ్యాల టెస్ట్‌లు చేస్తారు. ఈ క్రమంలోనే మహిళలకు ఛాతీ కొలతలు తీసుకునే ప్రక్రియ పట్ల రాజస్థాన్ హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఇలా చేయడం స్త్రీల హక్కులకు, గౌరవానికి భంగం కలిగించడమేనని పేర్కొంది. వారి వ్యక్తిగత గోప్యతకు కూడా ఇలాంటి చర్యలు తీవ్ర విఘాతమని అసహనం వ్యక్తం చేసింది. ఇటీవల ఫారెస్ట్ గార్డ్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేసిన రాజస్థాన్ ప్రభుత్వం.. శారీరక దృఢత్వ పరీక్షలు నిర్వహించింది. అయితే ఈ పరీక్షల్లో పాస్ కాని ముగ్గురు విద్యార్థినులు హైకోర్టును ఆశ్రయించగా.. ధర్మాసనం ఈ విధమైన వ్యాఖ్యలు చేసింది.బాధితురాళ్లు చేసిన పిటిషన్లపై విచారణ జరిపిన జస్టిస్ దినేశ్ మెహతా ధర్మాసనం.. ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని తెలుసుకునేందుకు మహిళల ఛాతీ కొలతలు

తీసుకునే పద్ధతిని తీవ్రంగా వ్యతిరేకించింది. ఇలాంటి విధానాలు మహిళల ఆత్మాభిమానాన్ని దెబ్బతీస్తాయని వ్యాఖ్యానించింది. అటవీ శాఖ ఉద్యోగాలకు గానీ, పోలీసు సహా మరే ఇతర ఉద్యోగాలకైనా మహిళా అభ్యర్థులకు ఇలాంటి పరీక్షలు నిర్వహించడం సిగ్గుమాలిన చర్య అని తీవ్ర స్థాయిలో మండిపడింది. ఈ క్రమంలోనే ప్రభుత్వానికి, రిక్రూట్‌మెంట్ బోర్డుకు రాజస్థాన్ హైకోర్టు ఒక సూచన చేసింది. ఊపిరితిత్తుల పనితీరు, సామర్థ్యాన్ని తెలుసుకునేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు ఏవైనా ఉన్నాయా అనేది మెడికల్ ఎక్స్‌పర్ట్స్‌ను అడిగి తెలుసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది.

ఎవరు డబ్బులు ఇచ్చినా తీసుకోండి.. ఓటు మాత్రం బీఆర్ఎస్‌కే వేయండి

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , ఆగస్టు 17: ఎవరు డబ్బులు ఇచ్చినా తీసుకోండి.. ఓటు మాత్రం బీఆర్ఎస్‌కే వేయండి అని మంత్రి కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై కేటీఆర్ విమర్శనాస్త్రాలు సంధించారు. అధికారంలోకి రారని తెలిసే కాంగ్రెస్ వాళ్లు నోటికివచ్చిన హామీలు ఇస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. బీఆర్ఎస్ లో తిరిగి చేరిన భద్రాచలం నేత తెల్లాం వెంకట్రావును ఆయన స్వాగతించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ లో కేటీఆర్ సమక్షంలో వెంకట్రావుతో పాటు ఖమ్మం జిల్లాలోని వివిధ నియోజకవర్గాల నాయకులు పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి.. కాంగ్రెస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

మనిషికి పంది కిడ్నీ అమర్చిన వైద్యులు..

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 17: అమెరికాలోని న్యూయార్క్ నగరంలోని లాంగోన్‌లోని వైద్యులు బుధవారం పంది కిడ్నీని బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తికి విజయవంతంగా మార్పిడి చేశారు.దీంతో కిడ్నీ మార్పిడి చరిత్రలో పెద్ద ముందడుగు వేసినట్లైంది. బ్రెయిన్ డెడ్ రోగికి పంది కిడ్నీ అమర్చగా.. అది ఏకంగా నెల రోజుల పాటు చక్కగా పని చేసింది. గతంలో న్యూయార్క్ వర్సిటీ, అలబామా వర్సిటీ చేసిన ప్రయత్నాలు అంతగా ఫలించలేదు. లాంగోన్ ట్రాన్స్‌ప్లాంట్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ రాబర్ట్ మోంట్‌గోమెరీ మాట్లాడుతూ.. గ్రహీత యొక్క కిడ్నీ ఒక నెల పాటు సరిగ్గా పని చేసిందని..రెండు నెలల పాటు పర్యవేక్షిస్తామని ఆయన చెప్పారు. మానవ కిడ్నీ నిర్వహించే అన్ని ముఖ్యమైన పనులను పంది కిడ్నీ భర్తీ చేస్తుందన్నారు.జెనోట్రాన్స్‌ప్లాంటేషన్‌లో వైరస్‌లు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని, అందుకే బతికున్న మనుషులకు జెనోట్రాన్స్‌ప్లాంటేషన్ క్లినికల్ ట్రయల్స్ చేసేందుకు ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అనుమతిలేదు. ఐతే తాజాగా మిల్లర్‌కు అమర్చిన కిడ్నీ వల్ల ఎటువంటి ఇన్‌ఫెక్షన్ అభివృద్ధి చెందలేదక పోవడం విశేషం.

దగ్గరుండి భర్తకు రెండో పెళ్లి చేయించి.. న్యాయం చేయాలంటూ రచ్చ..

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 17: మొదటి భార్యకు తెలియకుండా రెండో పెళ్లి చేసుకున్నాడు. అంతటితో ఆగకుండా మొదటి భార్యను వేధింపులకు గురి చేశాడు. బాధితురాలు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నిత్యపెళ్లి కొడుకును అరెస్ట్ చేసి కటకటాల వెనుక వేశారు. ఎస్సై రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం..బంజారాహిల్స్‌లో నివాసం ఉంటోన్న ఓ యువతి (20) హోం ట్యూటర్‌గా పనిచేస్తుంది. ఈ క్రమంలో క్లాసికల్ డ్యాన్స్ నేర్చుకునేందుకు 2020లో యూసుఫ్‌గూడలోని ఓ డ్యాన్స్ అకాడమీలో శిక్షణ తీసుకొనేందుకు వెళ్లింది. అక్కడ యువతికి గాంధీ(23) అనే యూట్యూబర్‌తో పరిచయం ఏర్పడింది. పరిచయం కాస్తా ప్రేమగా మారి.. పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఇరువర్గాల పెద్దలు అంగీకరించి నిశ్చితార్థం చేయడంతో సహజీవనం చేస్తున్నారు. గాంధీకి రోజా అనే మరో యువతితో సంబంధం ఉందని సదరు యువతి అనుమానించింది. ఈ క్రమంలోనే ఇరు కుటుంబాల మధ్య మనస్పర్థలు రావడంతో గొడవలు పడి బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు అరెస్ట్ చేస్తారనే భయంతో మొదటి భార్యను ఒప్పించి బాధిత మహిళను రెండో వివాహం చేసుకోవడానికి అంగీకరించజేశాడు.ఆ తర్వాత రోజా, గాంధీ ఇద్దరు తాము మంచి స్నేహితులమని నమ్మబలికారు. దీంతో ఇరువర్గాల మధ్య రాజీ కుదిరగా మే 14న వివాహం జరిపించాలని నిర్ణయించుకున్నారు. రోజా దగ్గరుండి అన్ని బాధ్యతలను తీసుకొని పెద్దల సమక్షంలో వీరి వివాహం జరిపించింది. వివాహం జరిగిన కొన్నాళ్ల వరకు అంతా సజావుగానే ఉన్నా.. కొద్ది రోజులుగా గాంధీ ప్రవర్తనలో రెండో భార్యకు మార్పుకనిపించింది. క్రమంగా గాంధీ ఇంటికి ఆలస్యంగా రావడం, ప్రశ్నిస్తే కొట్టడం వంటివి చేయసాగాడు. అసలు విషయం ఆరా తీయగా గాంధీ, రోజా ఇద్దరు తమ పెళ్లికి కొద్ది రోజుల ముందే పెళ్లి చేసుకున్నట్లు రెండో భార్య తెలుసుకుంది. దీంతో మంగళవారం బంజారాహిల్స్ రోడ్ నంబరు 12 వద్ద తీవ్ర ఘర్షణ జరిగింది. రోజా మరికొంతమందిని వెంటబెట్టుకుని వచ్చి తనకూ న్యాయం చేయాలంటూ గొడవకు దిగింది. తాను మోసపోయానని గ్రహించిన బాధిత యువతి మంగళవారం రాత్రి బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు గాంధీతోపాటు అతడి మొదటి భార్య రోజాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మహిళ జుట్టుపట్టి లాక్కెళ్లిన పోలీసులు.. నిబంధనల ప్రకారమేనని సమాధానం

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 17: మహిళ పట్ల పోలీసులు అత్యంత అమానవీయంగా ప్రవర్తించిన వీడియో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది. అయితే ఈ ఘటనపై స్పందించిన పోలీసులు.. సమాధానం ఇచ్చారు. అయితే ఈ సమాధానం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇంతకీ అసలు ఏం జరిగింది. మహిళలను పోలీసులు ఎందుకు జుట్టుపట్టి ఈడ్చుకెళ్లారు. పోలీసులు ఏం సమాధానం ఇచ్చారు. అసలు ఈ ఘటన ఎక్కడ జరిగింది. ఈ స్టోరీలో తెలుసుకుందాం. ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్న వీడియో పట్ల నెటిజన్లు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఓ మహిళ నిరసన వ్యక్తం చేస్తున్నట్లు ఆ వీడియోలో ఉంది. అయితే అక్కడే ఒక బుల్డోజర్, అధికారులు, పోలీసులు ఉన్నారు. అయితే అందులోని ఇద్దరు పోలీసులు.. మహిళ జట్టు పట్టుకుని ఈడ్చుకుంటూ పక్కకు తీసుకెళ్లారు. ఈ ఘటన ప్రస్తుతం తీవ్ర వివాదాస్పదంగా మారింది. అయితే ఈ ఘటన మధ్యప్రదేశ్‌లో జరిగినట్లు తెలిసింది. మహిళను జుట్టు పట్టుకుని లాక్కెళ్లిన దృశ్యాలు వైరల్ కావడం పట్ల మధ్యప్రదేశ్ పోలీసులు స్పందించారు. అయితే వారి ఇచ్చిన సమాధానంతో మరిన్ని విమర్శలకు తావిచ్చింది. ఆ వీడియోపైనే విమర్శలు కురుస్తున్న వేళ.. పోలీసుల సమాధానం మరింత విచిత్రంగా ఉండటం గమనార్హం.మధ్యప్రదేశ్‌లోని కత్నీ జిల్లా కౌరియా గ్రామంలో ఈ ఘటన జరిగింది. తన పొలంలో విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేసేందుకు అధికారులు రాగా ఓ మహిళ అడ్డుకుంది. తన భూమిలో కరెంటు స్తంభం వేసినందుకు ప్రభుత్వం నుంచి ఎలాంటి పరిహారం అందలేదని వాపోయింది. దీనికి నిరసనగా ఇక్కడే కూర్చొని నిరస వ్యక్తం చేసింది. తన స్థలంలో స్తంభం ఏర్పాటు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ అడ్డుకుంది. ఈ క్రమంలోనే అక్కడ కొంత ఉద్రిక్తత చోటు చేసుకుంది. దీంతో అధికారులు పోలీసులను అక్కడికి రప్పించారు. ఆందోళన చేస్తున్న మహిళను మహిళా పోలీసులు బలవంతంగా అక్కడి నుంచి పక్కకు తీసుకెళ్లారు. ఇందులో భాగంగానే మహిళ కింద కూర్చొని ఉండగా.. ఆమె జుట్టును పట్టుకుని ఈడ్చుకుంటూ తీసుకెళ్లిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ ఘటనపై బాధిత మహిళ తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. తన తరపున ఉన్న లాయర్‌తో కలిసి జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. విద్యుత్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, పోలీసులతో కలిసి కాంట్రాక్టర్ కుమ్మక్కై.. తన భూమిని కబ్జా చేయాలని చూస్తున్నారని ఆరోపించింది. తనకు పరిహారం ఇవ్వకుండానే అక్రమంగా తన పొలంలో విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించారని వాపోయింది. ఈ క్రమంలోనే తనపై దాడి చేసిన పోలీసు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది..

పెళ్లి చేసుకుంటానని నమ్మించి ట్రాన్స్‌జెండర్‌గా మర్చాడు

ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, ఆగస్టు 17: కాలేజీలో చదువుకునే రోజుల్లో ఆ ఇద్దరు వ్యక్తులకు స్నేహం కుదిరింది. మనసులు కూడా కలిశాయి. మనువాడాలనుకున్నారు. కానీ ఇద్దరూ మగవారు కావడంతో ఒకరు లింగమార్పిడి ఆపరేషన్ చేయించుకున్నారు. ఆ తర్వాతే అసలు కథ మొదలైంది. ట్రాన్స్ జండర్‌గా మారిన వ్యక్తి తన వద్ద ఉన్న డబ్బు, బంగారం మొత్తం కాబోయే భర్త చేతిలో పెట్టింది. అతడేమో వాటిని తీసుకుని ఆమెను వివాహం చేసుకోవడానికి నిరాకరించాడు. మోసపోయానని గ్రహించిన ట్రాన్స్ జండర్ పోలీసులను ఆశ్రయించింది. ఈ విచిత్ర ఘటన విజయవాడలో ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు%ూ%కృష్ణా జిల్లా పెనమలూరుకు చెందిన ఆలోకం పవన్ కుమార్, విజయవాడలోని కృష్ణలంకకు చెందిన ఈలి నాగేశ్వరరావు అనే ఇద్దరు వ్యక్తులు సుమారు ఆరేళ్ల కిందట కానూరు వీఆర్ సిద్ధార్థ కాలేజీలో బీఈడీ కలిసి చదువుకున్నారు. చదువుకునే రోజుల్లో ఇద్దరూ ఒకరినొకరు ఇష్టపడగా.. అది కాస్తా ప్రేమగా మారింది. ఆ కాలేజీలో బీఈడీ పూర్తి చేసిన తర్వాత 2019లో ఇద్దరూ కృష్ణలంక సత్యంగారి హోటల్ సెంటర్ సమీపంలోని ఓ ఇంట్లో అద్దెకు ఉన్నారు. ఇంటి ఓనర్‌కు తామిద్దరూ స్నేహితులుగా పరిచయం చేసుకుని సహజీవనం చేశారు. అదే ఇంట్లో ట్యూషన్ చెప్పుకుంటూ జీవనం సాగించారు. వారి వద్దకు ట్యూషన్‌కు వచ్చే విద్యార్థులకు, పవన్, నాగేశ్వరరావుల తల్లిదండ్రులకు కూడా వీరిద్దరూ మగవారిగానే తెలుసు. ఇద్దరూ వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. దీంతో పవన్‌ను నాగేశ్వరరావు ఢిల్లీ తీసుకెళ్లి సుమారు రూ.11 లక్షలు ఖర్చుచేసి అవయవ మార్పిడి శస్త్రచికిత్స చేయించాడు. అనంతరం అతని పేరును భ్రమరాంబికగా మార్చాడు.ట్రాన్స్‌జెండర్‌గా మారిన తరువాత ంతనను వివాహం చేసుకుంటాడన్న నమ్మకంతో భ్రమరాంబిక 11 సవర్ల బంగారు ఆభరణాలు, రూ.26 లక్షల నగదు నాగేశ్వరరావుకు ఇచ్చింది. ఐతే నాగేశ్వరరావు మాత్రం ప్లేట్ ఫిరాయించి ఆమెను మోసం చేశాడు. భ్రమరాంబికతో పెళ్లికి నిరాకరించిన నాగేశ్వరరావు గతేడాది డిసెంబర్‌లో ఆమెను ఇంటి నుంచి గెంటేసి, తన తల్లి విజయలక్ష్మితో కలిసి మంగళగిరి వెళ్లిపోయాడు. మోసపోయిన భ్రమరాంబిక గత్యంతరం లేని స్థితిలో పెనమలూరులోని తల్లిదండ్రుల వద్దకు వెళ్లింది. మంగళగిరిలో నాగేశ్వరరావు ఉన్నాడన్న సమాచారం అందుకున్న భ్రమరాంబిక మంగళగిరి పోలీసులకు ఫిర్యాదు చేసింది. వీరి వ్యవహారం మొత్తం కృష్ణలంక కేంద్రంగా సాగడంతో అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేయాలని మంగళగిరి పోలీసులు తెలిపారు. కృష్ణలంక పోలీసులు బాధితురాలి ఫిర్యాదు నమోదు చేసుకుని నాగేశ్వరరావు, అతని తల్లి విజయలక్ష్మిలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

షాకింగ్.. కింగ్ ఫిషర్ బీర్‌లో నిషేధిత రసాయనం.. తాగితే ప్రాణాలకే ప్రమాదం

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 17: ఇది కింగ్ ఫిషర్ బ్రాండ్ ను ఇష్టపడే బీరు ప్రియులకు షాకింగ్ న్యూస్ అనే చెప్పాలి. ఎందుకంటే, కింగ్ ఫిషర్ బీర్ లో నిషేధిత ఉత్ప్రేరకం (కెమికల్) గుర్తించారు. కానీ, మన దగ్గర కాదు. కర్నాటక రాష్ట్రం మైసూర్ జిల్లా నంజన్ గడ్ లో. అక్కడ యునైటెడ్ బ్రూవరీస్ లో 7సీ, 7ఈ బ్యాచ్ నెంబర్ తో తయారైన కింగ్ ఫిషర్ స్ట్రాంగ్, కింగ్ ఫిషర్ అల్ట్రా లాంగర్ బీర్లలో ప్రమాదకర రసాయనాలు ఉన్నట్లు కెమికల్ పరీక్షల్లో తేలింది. ఈ బీర్లు తాగడం మనుషుల ప్రాణాలకే ప్రమాదం అని అధికారులు ఎక్సైజ్ శాఖ అధికారులు గుర్తించారు. దీంతో అక్కడ తయారైన రూ.25 కోట్ల విలువైన 78వేల 678 బీరు బాక్సులను సీజ్ చేశారు.కర్ణాటక రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మైసూరులో రూ.25 కోట్ల విలువైన బీరు బాక్సులను సీజ్ చేసింది. ఆ బీరు 'మానవ వినియోగానికి పనికిరానిది' అని కెమికల్ టెస్టులో తేలడంతో అధికారులు ఈ చర్య తీసుకున్నారు. రసాయన పరీక్ష నివేదికలో విఫలమైన స్టాక్‌ను ధ్వంసం చేయాలని అధికారులను ఆదేశించింది ఎక్సైజ్ శాఖ.జూలై 17, 2023న యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ నంజన్‌గడ్ యూనిట్‌లో తయారు చేయబడిన బ్యాచ్ నంబర్ 7%జ, 7జ% కలిగిన కింగ్‌ఫిషర్ స్ట్రాంగ్ బీర్, కింగ్‌ఫిషర్ అల్ట్రా లాంగర్ బీర్లలో ప్రమాదకర రసాయనాలు కలిగున్నాయని జూలై 28న నంజన్‌గడ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఫిర్యాదు చేశారు. అందువల్ల, వాటిని కెమికల్ టెస్ట్ కోసం పంపారు. ల్యాబ్ టెస్ట్ రిపోర్ట్ వచ్చే వరకు స్టాక్‌ను సీజ్ చేయాలని కోరారు.ఆగస్టు 2న రిపోర్టు వచ్చింది. ఆ బీర్లలో నిషేధిత ఉత్ప్రేరకం ఉన్నట్లు పరీక్షల్లో నిర్ధారించారు. ఆ రెండు బ్రాండ్‌లు (బ్యాచ్ నం. 7%జ, 7జ) మానవ వినియోగానికి పనికిరావు అని రిపోర్టులో తేలింది. నివేదికను అనుసరించి, తదుపరి చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ లకు ఎక్సైజ్ శాఖ లేఖలు రాసింది. ఆ స్టాక్‌లను నాశనం చేయాలని చెప్పింది. కాగా, ఈ విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది.మొత్తం 78వేల 678 బాక్సులను ఉత్పత్తి చేయగా వాటిలో 45వేల 500 వరకు సరఫరా చేశారు. బెంగళూరులో దాదాపు 11వేల సీసాలు సప్లయ్ అయ్యాయి. కింగ్ ఫిషర్ బీర్ లో ప్రమాదాకర రసాయనాలు ఉన్నట్లు తేలడంతో బీరు ప్రియులు భయాందోళన చెందుతున్నారు.

నితిన్ పాటకి క్రికెటర్ చాహల్ భార్య మాస్ డాన్స్ అదుర్స్.. రాను రానంటూనే సిన్నదో

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 17: సోషల్ మీడియా ఎక్కువ ఉపయోగించే వారికి టీమిండియా స్పిన్నర్ చాహల్ సతీమణి ధనశ్రీ వర్మ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అదిరిపోయే డాన్స్ వీడియోలతో యూ ట్యూబ్ ఛానల్ లో లక్షల సంఖ్యలో సబ్ స్క్రైబర్లు అందుకుంది. డాన్సుల్లో అమ్మడి ఎనర్జీ చూస్తుంటే ప్రతిఒక్కరికి ఊపు వస్తుంది. ఇక చాహల్ వివాహం తరువాత అతడితో పాటు ఇతర ఇండియన్ క్రికెటర్స్ తో కూడా అదిరిపోయే డాన్స్ వీడియోలు చేసి షేర్ చేసి నెట్టింట భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. తాజాగా ఈ అమ్మడు టాలీవుడ్ యంగ్ హీరో నితిన్ సూపర్ హిట్ సాంగ్ కి డాన్స్ మాస్ స్టెప్పులు వేసి విజిల్స్ వేసేలా చేస్తుంది. నితిన్ రీసెంట్ మూవీ 'మాచర్ల నియోజకవర్గం'లో తన సూపర్ హిట్ సాంగ్ 'రాను రానంటూనే సిన్నదో' సాంగ్ బిట్ ని రీ క్రియేట్ చేసిన సంగతి తెలిసిందే. ఆ బిట్ ని చాలామంది ఫ్యాన్స్ అండ్ సెలబ్రిటీస్ కూడా రీ క్రియేట్ చేస్తూ సోషల్ మీడియాలో రీల్స్ చేశారు. తాజాగా ధనశ్రీ వర్మ కూడా ఆ పాటకి ఇన్‌స్టా రీల్ చేసి షేర్ చేసింది.అసలే అమ్మడి డాన్స్ లో ఫుల్ ఎనర్జీ ఉంటుంది. అలాంటిది 'రాను రానంటూనే' వంటి సాంగ్ కి డాన్స్ అంటే ఇక సోషల్ మీడియా షేక్ అవ్వాల్సిందే. నితిన్ ని ట్యాగ్ చేస్తూ ధనశ్రీ వర్మ ఈ వీడియోని షేర్ చేసింది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతుంది. మరి ఆ సాంగ్ ని ఒకసారి మీరుకూడా చూసేయండి...

పిల్లలూ నాకు గొప్ప ఐస్‌క్రీం ప్రదేశాలు తెలుసు.. కావాలంటే నన్ను అడగండి : బైడెన్ సరదా వ్యాఖ్యలు

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 17: అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌కు ఐస్‌క్రీమ్స్ అంటే మహా ఇష్టం. ఈ విషయాన్ని అధ్యక్షుడే పలు సందర్భాల్లో స్వయంగా వెల్లడించారు. చాలా సార్లు బైడెన్ ఐస్‌క్రీం తింటూ కనిపించారు కూడా. అయితే, తాజాగా ఐస్‌క్రీంపై తనకున్న ప్రేమను బైడెన్ మరోసారి బయటపెట్టారు. తనకు నిజంగా గొప్ప ఐస్‌క్రీం ప్రదేశాలు తెలుసునని వ్యాఖ్యానించారు. కావాలంటే పిల్లలు తనని సంప్రదిస్తే సాయం చేస్తానంటూ సరదాగా వ్యాఖ్యానించారు. వైట్‌హౌస్‌లో జరిగిన ద్రవ్యోల్బణం తగ్గింపు చట్టం మొదటి వార్షికోత్సవంలో పాల్గొన్న బైడన్.. ఈ సందర్భంగా మాట్లాడారు. ' పిల్లలకు నేను ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను. నాకు ఇక్కడ కొన్ని గొప్ప ఐస్‌క్రీం ప్రదేశాలు తెలుసు. మీకూ కావాలంటే నాతో మాట్లాడండి.. సాయం చేస్తాను' అంటూ చమత్కరించారు. ప్రస్తుతం బైడెన్ సరదా వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి.

చంద్రయాన్-3 కీలక ఘట్టం పూర్తి.. విజయవంతంగా విడిపోయిన ల్యాండర్ మాడ్యూల్



ఇయ్యాల్టి న్యూస్, శ్రీహరి కోట, ఆగస్టు 17: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చంద్రుడిపైకి ప్రవేశపెట్టిన చంద్రయాన్-3 ప్రయాణం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ క్రమంలో కీలక ఘట్టాన్ని సమర్థవంతంగా పూర్తిచేసింది. గురువారం ఈ వ్యోమనౌకలోని ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి ల్యాండర్ మాడ్యూల్ విక్రమ్ విజయవంతంగా విడిపోయింది. ఫలితంగా చంద్రుడి ఉపరితలంపై ల్యాండ్ అయ్యే చారిత్రాత్మక ఘట్టానికి సిద్ధమైంది. చంద్రయాన్ -3 ప్రయోగంలో కీలక ఘట్టం విజయవంతం అయిందని ఇస్రో ట్విటర్ ద్వారా తెలిపింది. అయితే, ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి ల్యాండర్ మాడ్యూల్ విడిపోయిన తరువాత 'థ్యాంక్స్ ఫర్ ది రైడ్, మేట్' అని ల్యాండర్ మెసేజ్ పంపినట్లు ఇస్రో ట్వీట్ లో పేర్కొంది.ఒక్కో కక్ష్యను దాటుకుంటూ ఇస్రో అంచనాలకు అనుగుణంగా చంద్రయాన్-3 దూసుకెళ్తోంది. బుధవారం ఉదయం 8.30 గంటలకు చంద్రయాన్ -3 నాలుగోసారి కక్ష్య తగ్గింపు ప్రక్రియను ఇస్రో విజయవంతంగా పూర్తిచేసింది. ఫలితంగా చంద్రయాన్-3 చంద్రుడికి 100 కిలోమీటర్ల వృత్తాకార కక్ష్యలోకి ప్రవేశించింది. గురువారం ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి ల్యాండర్ మాడ్యూల్ విక్రమ్ విజయవంతంగా విడిపోయింది. ఈ ప్రక్రియ పూర్తికావడంతో ల్యాండర్ మాడ్యూల్ చంద్రుడి చుట్టూ సొంతంగా తిరుగుతుంది. శుక్రవారం సాయంత్రం డీ-ఆర్బిట్-1 ప్రక్రియ చేపట్టనున్నట్లు ఇస్రో తెలిపింది. 20న మరోసారి డీ-ఆర్బిట్-2 ప్రక్రియను ఇస్రో చేపడుతుంది. ఆ తరువాత ఈనెల 23న సాయంత్రం 5.47 గంటల సమయంలో ల్యాండర్ చంద్రుడిపై అడుగుపెట్టనుంది. చంద్రయాన్-3 ప్రయోగాన్ని జులై14న ఇస్రో శ్రీహరి కోట నుంచి విజయవంతంగా ప్రయోగించిన విషయం తెలిసిందే. చంద్రయాన్-3లో భాగమైన విక్రమ్ (ల్యాండర్), ప్రగ్యాన్ (రోవర్) చంద్రుడిపై ల్యాండ్ కానున్నాయి. ఇందుకు ఇస్రో శాస్త్రవేత్తలు తేదీని 23గా వెల్లడించారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే చంద్రుడి ఉపరితలంపై చంద్రయాన్-3 ఈనెల 23న సాయంత్రం సక్సెస్‌ఫుల్‌గా అడుగుపెడుతుంది.

వరదలతో హిమాచల్ ప్రదేశ్ లో వేలాడుతున్న రైలు ట్రాక్‌లు

- టాయ్ ట్రైన్ మార్గంలో కొట్టుకుపోయిన ట్రాక్ లు
- గాల్లో వేలాడుతూ కనిపిస్తున్న తీరు
- పునరుద్ధరణ పనులు చేపట్టిన రైల్వే శాఖ

ఇయ్యాల్టి న్యూస్, హిమాచల్ ప్రదేశ్, ఆగస్టు 17: ప్రకృతి అందాలకు నెలవైన హిమాచల్ ప్రదేశ్ వరదలకు విలవిలలాడుతోంది. ప్రముఖ పర్యాటక ప్రాంతాలు కళ తప్పాయి. ముఖ్యంగా సిమ్లా సమ్మర్ హిల్ ప్రాంతంలో ప్రముఖ రైల్వే మార్గం (టాయ్ ట్రైన్) అంతా కొట్టుకుపోవడంతో ట్రాక్ లు గాల్లో వేలాడుతూ కనిపిస్తున్నాయి. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలు, వరదలకు అక్కడి చాలా ప్రాంతాల్లో ఆస్తి, ప్రాణ నష్టం పెద్ద ఎత్తున నమోదవుతోంది. ఈ రైల్వే ట్రాక్ ను కేవలం దేశ రైలు నెట్ వర్క్ లో భాగంగా కాకుండా, స్థానికులు తమ చిరకాల గుర్తులుగానూ చూస్తుంటారు. ఈ రైల్వే లైను కల్కా నుంచి సిమ్లా వరకు విస్తరించి ఉంటుంది. యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదల్లో ఇది కూడా ఒకటి. దీన్ని టాయ్ ట్రైన్ ట్రాక్ అని కూడా పిలుస్తారు. వందేళ్లకు పైగా చరిత్ర దీనికి ఉంది. ఈ రైలు మార్గం 96 కిలోమీటర్ల పొడవునా ఉంటుంది. కల్కా నుంచి మొదలై సిమ్లా చేరుకుంటుంది. ఈ మార్గంలో ఎన్నో పర్వాలను అదిదాటుతూ వెళుతుంది. మొత్తం ఐదు గంటల పాటు ఈ ప్రయాణం కొనసాగుతుంది. దెబ్బతిన్న రైలు ట్రాక్ పునరుద్ధరణ పనులను రైల్వే శాఖ చేపట్టింది. వరదలు, ప్రకృతి విపత్తుల వల్ల హిమాచల్ ప్రదేశ్ లో ఇప్పటికే 60 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, రూ.10వేల కోట్లకు పైగా ఆస్తి నష్టం సంభవించడం తెలిసిందే.

బాత్‌రూంలో కుప్పకూలిన పైలట్ : 271 మంది ప్రయాణీకులతో విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 17: 271 మంది ప్రయాణీకులతో మియామి నుంచి చిలీ వెళుతున్న విమానంలోని బాత్రూంలో పైలట్ కుప్పకూలడంతో సహ పైలట్లు పనామా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో విమానాన్ని ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. ఈ ఘటనలో లాటం ఎయిర్‌లైన్స్‌కు చెందిన కమాండర్ ఇవాన్ అనదుర్ మరణించారు. ఆదివారం రాత్రి 11 గంటల ప్రాంతంలో అనదుర్‌కు తీవ్ర గుండెపోటు రావడంతో విమాన బాత్‌రూంలో కుప్పుకూలాడు.దీంతో సహ పైలట్లు విమానాన్ని పనామా నగరంలోని టాకుమెన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. విమానం దిగిన వెంటనే అక్కడున్న ఇద్దరు వైద్యులతో పాటు నర్సు ఇసదుర వైద్య సాయం అందించారు. పైలట్ ప్రాణాలు నిలిపేందుకు వారు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి.పనామా ఎయిర్‌పోర్ట్‌లో విమానం ల్యాండ్ అయిన వెంటనే ప్రయాణీకులను ఖాళీ చేయించి పనామా సిటీ హోటళ్లలో ప్రయాణీకులకు వసతి ఏర్పాట్లు చేశారు. మరుసటి రోజు విమాన సర్వీసును పునరుద్ధరించారు. విమానం ల్యాండయిన అనంతరం వైద్యులు ఎంతగా ప్రయత్నించినా ఇవన్ అనదుర్‌ను కాపాడలేకపోయారని లాటం గ్రూప్ విచారం వ్యక్తం చేసింది. బాధిత పైలట్ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసింది.

మహేష్ బాబు ఇంట్లో విషాదం...సితార, నమ్రత ఎమోషనల్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 17: మహేష్ బాబు ఇంట్లో విషాదం నెలకొంది. ఎంతో ప్రేమగా పెంచుకున్న పెట్ మృతి చెందింది. దీంతో సితార, నమ్రత కన్నీరు పెట్టుకుంటున్నట్టుగా తెలుస్తోంది. ఏడేళ్ల బంధం అంటూ సితార ఎమోషనల్ పోస్ట్ వేయగా అది ఇప్పుడు వైరల్ అవుతోంది.మహేష్ బాబు తనయ సితార ఇప్పుడు వెక్కి వెక్కి ఏడుస్తున్నట్టుగా తెలుస్తోంది. తనతో పాటు ఏడేళ్లుగా ఎంతో ప్రేమగా ఉన్న పెట్ ఫ్లూటో మరణించడంతో సితార తట్టుకోలేకపోతోన్నట్టుగా ఉంది. ఏడేళ్ల బంధం అంటూ.. మిస్ యూ అంటూ సితార నెట్టింట్లో పోస్టులు పెడుతోంది. ఆ పెట్‌తో తనకు ఉన్న బంధం గురించి చెబుతూ ఎమోషనల్ అయింది. ఇక సితార బాధను చూసిన నమ్రత ఓదార్చే ప్రయత్నం చేసింది.

బంపర్ ఆఫర్ కొట్టేసిన మీరా జాస్మిన్..పదేళ్ల తరువాత తెలుగులో సినిమా..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 17: తెలుగులో రీ ఎంట్రీకి రెడీ అయిపోయింది మీరా జాస్మీన్. తాజాగా ఓ సినిమాలో ఫుల్ లెన్త్ క్యారెక్ట్ చేయడం కోసం సైన్ చేసిందట.. ఇంతకీ మీరా ఏ సినిమాలో కనిపించబోతుందంటే..? కొన్నేళ్ల క్రితం తెలుగు తెరను ఊపు ఊపి వదిలిపెట్టింది హీరోయిన్ మీరా జాస్మిన్. చిన్న హీరోలు.. స్టార్ హీరోలు అని లేకుండా.. వరుస సినిమాలు... వరుస హిట్లు కొట్టింది. తరువాత తరువాత ఆమె హీరోయిన్ గా ఫెయిడ్ అవుట్ అయ్యి.. కనిపించకుండా పోయింది. టాలీవుడ్ లో చేయడంలేదు కాని.. తమిళ, మలయాళంలోయాక్టీవ్ గానే ఉంది మీరా జాస్మిన్. ఎప్పుడో 2013 లో వచ్చిన మోక్ష' సినిమా తర్వాత మీరా జాస్మిన్ తెలుగులో సినిమాలు చేయలేదు. మొన్న 'విమానం'లో తళుక్కున మెరిశారు. అది కూడా గెస్ట్ రోల్ మాత్రమే. అంతకు ముందు మాత్రం ఆమె బాలకృష్ణ, పవన్ కళ్యాణ్ .. రవితేజ, గోపీచంద్, రాజశేఖర్, శ్రీకాంత్, శివాజీ లాంటి హీరోల సినిమాల్లో తళుక్కున మెరిశారు. మరీ ముఖ్యంగా మీరా జాస్మిన్ పవన్ కళ్యాన్ తో నటించిన గుడుంబా శంకర్, శివాజీతో చేసిన 'అమ్మాయి బాగుంది'లో రవితేజ సరసన చేసిన భద్ర' సినిమా కూడా తెలుగులో పెద్ద హిట్. 'గోరింటాకు'లో రాజశేఖర్ చెల్లెలి పాత్రలో మీరా

జాస్మిన్ అభినయం ప్రేక్షకులను ఆకట్టుకుంది. డబ్బింగ్ సినిమా 'పందెం కోడి' కూడా మీరాకు మంచి హిట్ ఇచ్చింది. ఇక పదేళ్ల తరువాత టాలీవుడ్లో మంచి అవకాశం సాధించిందట మీరా జాస్మిన్. శ్రీవిష్ణు హీరోగా నటిస్తున్న ఓ సినిమా కోసం మీరా జాస్మిన్ ను తీసుకున్నట్టు తెలుస్తోంది. ఈసినిమా ఆఫర్ రాగానే ఆమె వెంటనే సైన్ చేసిందని సమాచారం. తెలుగు ప్రేక్షకులు ఆల్మోస్ట్ మీరా జాస్మిన్ ను మర్చిపోయిన సమయంలో సోషల్ మీడియాలో ఆమె ఎంట్రీ హాట్ టాపిక్ అయ్యింది. తెలుగు సినిమాల్లో గానీ, ఆ సమయంలో ఇతర భాషల్లో చేసిన సినిమాల్లో గానీ మీరా జాస్మిన్ పద్ధతిగా కనిపించారు. డ్రస్సింగ్ ట్రెడిషనల్ గా ఉండేది. ఎప్పుడూ అందాల ప్రదర్శన చేసింది లేదు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఎంట్రీ ఇచ్చిన తర్వాత గ్లామర్ ఫోటోలతో ప్రేక్షకుల చూపు తనవైపు తిప్పుకున్నారు.

అనన్య పాండే కళ్ళు చెదిరే టాప్ షో ...సన్నటి దారాలపై ఎద సోయగాల ఒత్తిడి..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 17: సన్నని మెరుపు తీగ లాంటి పిల్ల అనన్య పాండే. ప్రముఖ బాలీవుడ్ నటుడు చుంకి పాండే కుమార్తెగా చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టిన అనన్య తనకంటూ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకుంది. విజయ్ దేవరకొండ లైగర్ చిత్రంతో అనన్య పాండే టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. పూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఎంత దారుణ పరాజయాన్ని మూటగట్టుకుందో తెలిసిందే. అయితే అనన్య మాత్రం నాజూకు అందాలు ఆరబోస్తూ.. విజయ్ దేవరకొండతో అద్భుతమైన కెమిస్ట్రీ పండించింది. పాన్ ఇండియా లెవల్ లో తనకి గుర్తింపు తెస్తుంది అనుకున్న లైగర్ చిత్రం తీవ్రంగా నిరాశ పరచడంతో అనన్యకి తెలుగులో మరో ఆఫర్ రాలేదు. ఆమె బాలీవుడ్ పైనే ఫోకస్ పెట్టింది. అనన్య పాండే తరచుగా వార్తల్లో

నిలుస్తూనే ఉంది. సన్నని మెరుపుతీగలా ఉండే అనన్య పాండే మరోసారి తన బ్యూటీతో మెస్మరైజింగ్ ఫోజులు ఇచ్చింది. సుకుమారమైన స్కిన్ టోన్ తో అనన్య పాండే ఇస్తున్న ఫోజులు మైండ్ బ్లాక్ చేస్తున్నాయి.
తంత

డైమండ్ బ్రాలో పోటెత్తిన ఎద అందాలు... బ్లాస్ట్ అయిన ఊర్వశి రౌతేలా..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 17: ఐటెమ్ సాంగ్‌లకు కేరాఫ్‌గా నిలుస్తుంది ఊర్వశి రౌతేలా. ఆమె కట్టలు తెంచే గ్లామర్ షోతో సోషల్ మీడియాలో దుమారం రేపుతుంది. మరోవైపు ఐటెమ్ గర్ల్ గా వెండితెరపై లెట్ షేక్ చేస్తూ ఊపేస్తుంది. వాల్తేర్ వీరయ్యలో బాస్ పార్టీలో చిరంజీవితో స్టెప్పులేసి ఉర్రూతలూగించింది ఊర్వసి రౌతేలా. అందులో ఆమె డాన్సులు ఆద్యంతం మెప్పించాయి. హైలైట్‌గా నిలిచాయి. మరోవైపు అందాల విందుతో ఫ్యాన్స్ ని పిచ్చెక్కించింది. ఆ తర్వాత ఇటీవల పవన్ కళ్యాణ్, సాయిధరమ్ తేజ్ కలిసి నటించిన బ్రో చిత్రంలోనూ మార్కండేయ సాంగ్‌లో రచ్చ చేసిందీ బ్యూటీ. సోషల్ మీడియాలో ఫుల్ యాక్టీవ్‌గా ఉండే ఈ భామ అందాల ఆరబోతలో మాత్రం బౌండరీలు బ్రేక్ చేస్తుంది. ఆ విషయాన్ని మరోసారి చాటి చెప్పింది. తాజాగా ఈ బ్యూటీ ఓ పిచ్చెక్కించే ఫోటోని అభిమానులతో పంచుకుంది. ఇందులో ఆమె మిర్రర్ సెల్ఫీని పంచుకుంది. ఈ ఫోటోలో ఊర్వసి కేవలం బ్రాలోనే కనిపిస్తుండటం విశేషం.



బిగ్ బాస్ సీజన్ 7 ప్రోమోలో కనిపించిన ఈ అమ్మడు ఎవరో తెలుసా..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 17: బిగ్ బాస్ సీజన్ 7 త్వరలోనే ప్రారంభం కానుంది. ఇప్పటికే బిగ్ బాస్ ఆరు సీజన్స్ విజయవంతంగా పూర్తి చేసుకొని 7 సీజన్ కు సిద్ధమైంది త్వరలోనే బిగ్ బాస్ సీజన్ 7 ప్రారంభం కానుంది. మరోసారి కింగ్ నాగార్జున బిగ్ బాస్ సీజన్ 7 కు హెూస్ట్ గా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రోమోలు బిగ్ బాస్ పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సారి సరికొత్తగా ఉంటుందని నాగార్జున కూడా హింట్ ఇచ్చారు. ఇక సారి ఉల్టా పుల్టా అంటూ అభిమానుల్లో ఆసక్తి పెంచేశారు నాగార్జున. ఇదిలా ఉంటే బిగ్ బాస్ ప్రోమోను చాల వెరైటీగా ప్లాన్ చేశారు. మొన్నామధ్య విడుదలైన ప్రోమోలో ఇద్దరు లవర్స్ ను చూపించారు. ప్రియుడు కొండమీదనుంచి పడిపోతుంటే ప్రేయసి అతడిని కాపాడే ప్రయత్నం చేస్తూ ఉంటుంది. ఇంతలో నాగార్జున ఎంట్రీ ఇచ్చి బిగ్ బాస్ గురించి అప్డేట్ ఇస్తారు. ఇలాంటి క్లైమాక్స్ లు మనం చాలా చూసేశాం.. ఈసారి క్లైమాక్స్ మార్చేద్దాం అంటూ బిగ్ బాస్ గురిని తెలుపుతారు. ఈ వీడియో ప్రేక్షకులను ఆకట్టుకుంది.అయితే ఈ ప్రోమో నటించిన

వారి
గురించి ప్రేక్షకులు ఆలోచిస్తున్నారు. ఇంతకు ఈ ఇద్దరూ ఎవరో.. ముఖ్యంగా ఆ వీడియోలో కనిపించిన అమ్మాయి ఎవరా అని గూగుల్ లో గాలిస్తున్నారు. ఈ ప్రోమో నటించిన అమ్మాయి పేరు అలేఖ్య రెడ్డి. పలు సినిమాల్లో నటించింది ఈ అమ్మాయి.పలు సినిమాల్లో సైడ్ రోల్స్ లో నటిస్తుంది. అశోక వనంలో అర్జున కల్యాణం , ఇంటింటి రామాయణం, అర్థమైందా అర్జున్ కుమార్ లాంటి సినిమాల్లో నటించింది అలేఖ్య రెడ్డి. అయితే ఈ అమ్మడి కేవలం ప్రోమోలోనే కనిపిస్తుందా.. లేక బిగ్ బాస్ సీజన్ 7లోకి ఎంట్రీ ఇస్తుందేమో చూడాలి. ఇక బిగ్ బాస్ సీజన్ సెవన్ లో చాలా మంది సెలబ్రెటీలు పాల్గొంటున్నారని త్ తెలుస్తోంది. దాదాపు 20 మంది కంటెస్టెంట్స్ పాల్గొంటున్నారని తెలుస్తోంది.

జిమ్ ఫిట్ లో సూపర్ హాట్ గా తెలుగు బ్యూటీ...

ఈషా రెబ్బా థైస్ పై బోల్డ్ కామెంట్స్..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 17: జిమ్ ఫిట్ లో సూపర్ హాట్ గా దర్శనమిచ్చింది ఈషా రెబ్బా. వర్క్ అవుట్ అయ్యాక లుక్ ఇదంటూ ఫ్యాన్స్ తో కిరాక్ ఫోజులు షేర్ చేసింది.ఫిట్ అండ్ స్లిమ్ బాడీ కోసం బాగా కష్టపడుతుంది ఈషా రెబ్బా. గంటల తరబడి వ్యాయామం చేస్తూ చెమటలు చిందిస్తుంది. జిమ్ ఫిట్ లో ఈషా షేప్స్ మెస్మరైజ్ చేస్తుండగా నెటిజెన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. హీరోయిన్స్ కి అందమే పెట్టుబడి కాగా ఈషా రెబ్బా బాగా కష్టపడుతున్నారు.తాజాగా దయ వెబ్ సిరీస్ తో ప్రేక్షకులను పలకరించింది. ఈ క్రైమ్ థ్రిల్లర్ లో ఈషా జేడీ చక్రవర్తి భార్య రోల్ చేసింది. గర్భవతిగా అలివేలు పాత్రలో ఈషా మెప్పించింది. హాట్ స్టార్ లో స్ట్రీమ్ అవుతున్న దయ పాజిటివ్ టాక్ తెచ్చుకోవడం విశేషం. విష్ణుప్రియ, రమ్య నంబీశన్, జోష్ రవి కీలక రోల్స్ చేశారు.

తన పాపను చూపించిన ఉపాసన.. సోషల్ మీడియాను ఊపేస్తున్న వీడియో

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 17: క్లిన్ కారా..! అదే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ముద్దుల కూతురు..!! ఉపాసన కడుపున పడ్డదంది మొదలు.. ఆ విషయాన్ని చెర్రీనే స్వయంగా అందరికీ చెప్పింది మొదలు.. అందర్లో ఒకటే ఆతురత! చెర్రీ ఉపాసన బేబీ ఎలా ఉంటుందా అని? ఎవరి పోలికల్లో .. ఉంటుందా అని! ఇక ఆ ఆతురత కొద్దే.. బిడ్డ పుట్టింది మొదలు..ఆ బిడ్డకు క్లిన్ కార అని పేరు ఫిక్స్ చేసింది మొదలు.. చెర్రీ బేబీని చూడాలనే.. అందరి ప్రయత్నం. అయితే ఆ ప్రయత్నం ఇప్పుడో 50 పర్సెంట్ ఫుల్ ఫిల్ అయింది. క్లిన్ కార ఎలా ఉంటుందో.. ఓ ఫోటోలో రివీలైపోయింది. చబ్బీ చబ్బీగా.. క్యూట్‌గా%శా% కనిపించి ఎట్ ప్రజెంట్ అందరి కళ్లలో మెరుస్తోంది.ఎస్! సోషల్ మీడియా హ్యాండిల్ ఇన్‌స్టాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే ఉపాసన ఓ పిక్ ను షేర్ చేశారు. తన

అమ్మ శోభన కామినేనితో కలిసి జెండా ఎగరవేస్తున్న తన కూతురు క్లిన్ కార ఫోటోను తన ఫ్యాన్స్ అండ్ ఫాలోవర్స్ అందరితో పంచుకున్నారు. దాంతోపాటే.. క్లిన్ కారా ఫస్ట్ ఇండిపెండెన్స్ డే అని.. ప్రైస్ లెస్ మూమెంట్ విత్ అమ్మా.. తాత అని కూడా ఆ ఫోటో కింద కాసుకొచ్చారు. అయితే ఉపాసన ఫేర్ చేసిన ఈ ఫోటోలో.. ఇప్పటి వరకు కనిపించిన క్లిన్ కారా ఫేస్ కాస్త రివీల్ అవడం.. ఇప్పుడు అందర్నీ ఈ ఫోటో గురించే మాట్లాడుకేనేలా చేస్తోంది. క్లిన్ కార క్యూట్ గా ఉందనే కామెంట్ వచ్చేలా చేస్తోంది.

బిడ్డని తీసుకోవాలంటూ.. కళ్యాణ్ అభిమాని అత్యుత్సాహం

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 17: పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రస్తుతం మూడో విడత వారాహి యాత్రలో ఉన్నాడు. ఈక్రమంలో విశాఖ జిల్లాలో పర్యటిస్తున్నాడు. ఇక ఈ యాత్రలో పలువురు అభిమానులు పవన్ చేతులకు తమ చంటి పిల్లలను ఇచ్చి ఆనందపడుతున్నాడు. అందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట తెగ వైరల్ అవుతూ వస్తున్నాయి. అయితే ఈ నేపథ్యంలోనే ఒక అభిమాని పవన్ చేతుల్లోకి తన బిడ్డని తీసుకోవాలని ఒక అభిమాని కోరగా.. పవన్ మాత్రం నిరాకరించి అక్కడి నుంచి వెళ్ళిపోయాడు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతుంది.అయితే అసలు అక్కడ ఏమైంది. ఇటీవల ఒక ఎయిర్ పోర్ట్ లో విమానం దిగిన పవన్ కళ్యాణ్.. అభిమానులకు అభివాదం చేస్తూ బయటకు వస్తున్నాడు. ఆ క్రమంలో ఒక అభిమాని ఎదురుగా వచ్చి తన చంటిబిడ్డని పవన్ కి ఇచ్చేందుకు ప్రత్నించాడు. కానీ పవన్ పట్టించుకోకుండా ముందుకు సాగుతుంటే, ఆ అభిమాని పవన్ చెయ్యి పట్టుకొని లాగి బిడ్డని ఇచ్చే ప్రయత్నం చేశాడు. ఆ గందరగోళంలో పవన్ చేతుల్లోకి ఆ బిడ్డను తీసుకున్నప్పటికీ పట్టు కుదరక వెంటనే ఆ బిడ్డని వెనక్కి ఇచ్చేశాడు. ఈ మొత్తం విషయంలో ఆ బాబు భయపడిపోయి, చేతుల్లో నలిగిపోయి ఏడవడం స్టార్ట్ చేశాడు. ఇక ఈ వీడియోని నెట్టింట షేర్ చేస్తూ కొంతమంది పవన్ కళ్యాణ్ ని విమర్శిస్తున్నారు. అయితే అది చూసిన కొంతమంది నెటిజెన్స్ మాత్రం.. ముందు ఆ తండ్రికి బుద్ధిలేదు. చంటి పిల్లాడి విషయంలో జాగ్రత్త వహించకుండా ప్రవర్తిస్తున్నాడు అంటూ కామెంట్స్ చేస్తున్నారు. అక్కడ తప్పు ఎవరిది అయినప్పటికీ గాయపడేది చంటి పిల్లాడు. కాబట్టి అభిమానులు తమ హీరోపై అభిమానం చూపించే విషయంలో కొంచెం జాగ్రత్త వహిస్తే మంచిది.

దుమ్మురేపుతోన్న దృశ్యం పాప.. ఎస్తర్ అనిల్ అందానికి ఫిదా

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 17: ఎస్తర్ అనిల్ చైల్డ్ ఆర్టిస్ట్ గా తన కెరీర్ ని స్టార్ట్ చేసింది దుష్యం సినిమాతో పాటు పలు సినిమాల్లోనూ చైల్డ్ ఆర్టిస్ట్ గా నటించింది ఈ చిన్నది. ఇక ఇప్పుడు హీరోయిన్ గా ఎంట్రీ ఇవ్వాలని చూస్తుంది. ఈ మేరకు సోషల్ మీడియాలో వరుసగా ఫోటోలను వదులుతుంది. ఇప్పుడు హాట్ బాంబులా హీరోయిన్ రోల్స్ కోసం తెగ ప్రయత్నిస్తుంది. అందాలు ఆరబోస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ లు పెడుతుంది ఎస్తర్ .

Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838